చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ దంపతులు, తదితరులు

బేగంపేట్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పలు ఆలయాల్లో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.
-న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

సికింద్రాబాద్‌లోని నామాలగుండు కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

విద్యాశాఖ కార్యదర్శికి అభినందనలు

కవాడిగూడ, జనవరి 10: విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన యోగితారాణాను టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావరవి, ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేసి సంఘం డైరీని బహూకరించారు. సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించి, పర్యవేక్షణ వ్యవస్థ పటిష్టానికి చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ నాయకులు కార్యదర్శిని కోరారు.

మాలలను ఎదుర్కోలేకనే
'లక్ష డప్పులు - వేల గొంతులు'

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 10: మాలలను ఎదుర్కోలేకనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ 'లక్ష డప్పులు - వేల గొంతులు' కార్యక్రమం చేపట్టారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. వచ్చే నెల 2న మాదిగ విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన సభకు సన్నాహకంగా విద్యార్థి నాయకులతో సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. అజయ్, నగేశ్, సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పిడమర్తి రవి హాజరై మాట్లాడారు. వర్గీకరణ చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నప్పటికీ, బీజేపీ మాయలో పడి విమర్శించడం మంద కృష్ణ మాదిగకు సమంజసం కాదని అన్నారు. వర్గీకరణ చేయని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లేశం, మనోహర్, కిరణ్, నర సింహ, యాదయ్య, ఎల్లన్న, సుందర్, జాన్, ఎల్లేశ్, రాజేశ్, నవీన్ రాజు, మహేశ్, సురేశ్, సుమన్, కృష్ణ, శ్రీశైలం, శ్రీకాంత్, గణేశ్, శ్రీనివాస్, మహేశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు
అంతరాయం

ముషీరాబాద్, జనవరి 10 : టీఎస్ఎస్పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ దయార మార్కెట్, తిలక్‌నగర్, సంజీవయ్యనగర్ ఫీడర్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దాయర మార్కెట్ ఫీడర్ పరిధిలోని రిసాల, కల్లుకాంపౌండ్ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. తిలక్‌నగర్ ఫీడర్ పరిధిలోని తిలక్‌నగర్, 6 నెంబర్ ఎక్స్‌రోడ్, అంబర్‌పేట మెయిన్‌రోడ్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సంజీవయ్యనగర్ ఫీడర్ పరిధిలోని తిలక్‌నగర్, సంజీవయ్య నగర్, మీ సేవా, శివాలయం టెంపుల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

లక్ష్మర్ పరిధిలో..

బేగంపేట్ : విద్యుత్ లైన్‌లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్‌ల కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివి ప్రాంతాల్లో నిర్దేశించిన సమయాల్లో నేడు (బుధవారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. పాటిగడ్డ సబ్‌స్టేషన్ సంజీవయ్య పార్కు ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు సంజీవయ్య పార్కు, యోగీ బార్, హనుమాన్ దేవాలయం ప్రాంతాల్లో పై విధంగా విద్యుత్ నిలిపి వేస్తారు. అలాగే బుద్ధభవన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు బుద్ధభవన్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఉచితంగా వైద్య పరీక్షలు

సికింద్రాబాద్, జనవరి10: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కేఎం క్లినిక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. క్లినిక్ నిర్వాహకుడు, వాస్కులర్ సర్జన్ అజయ్ బీ మోసూర్, డాక్టర్ కేఎల్ జానకి నేతృత్వంలో పలువురు వైద్యులు, సిబ్బంది 350 మందికి పలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.

పామాయిల్‌పై అపోహలను తొలగించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 10: పామాయిల్, ఇతర వంటనూనెలపై వినియోగదారుల్లో అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) మాజీ డైరెక్టర్ డాక్టర్ శశికిరణ్ అన్నారు. శుక్రవారం ఆయిల్ టెక్నాల జిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఒటాయ్) 79వ వార్షిక సమ్మేళనాన్ని ఐఐటీలోని వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించారు. 'ఆయిల్ పామ్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ప్రొడక్షన్, ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ ఇన్ ఫుడ్ అండ్ నాన్ ఫుడ్ సెక్టార్'అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శశికిరణ్ హాజరై మాట్లాడారు. పామాయిల్ ఆరోగ్యానికి మంచిది కాదని అనేక మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. రిఫైండ్ నూనెలను ఎక్కువగా తీసుకోవడం ద్వారానే నూనెల్లోని కొవ్వులతో గుండె సంబంధిత సమస్యలు వస్తున్నాయనేది వాస్తవం కాదని చెప్పారు. చక్కెర, అన్నం, గోధుమలు వంటి అధిక కార్బోహైడ్రేడ్స్ కలిగిన ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవడం ద్వారానే వస్తున్నాయని వివరించారు. ప్రతి 200 గ్రాముల ఆహారంలో 30 శాతం ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండాలి

సదస్సులో ఒటాయ్ వార్షిక నివేదికను విడుదల చేస్తున్న అతిథులు, నిర్వాహకులు

నేది ఆరోగ్య సంస్థలు, నిపుణులు చెబుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో వంటనూనెల సరఫరా డిమాండ్‌కు సరిపడా లేదని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు లోతైన పరిశోధనలు చేయాలని సూచించారు. ఒటాయ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రాజీవ్ చురీ మాట్లాడుతూ పామాయిల్‌పై ప్రచారంలో ఉన్న అపోహలను నివృత్తి చేసేందుకు ఒటాయ్ కృషి చేస్తోందని అన్నారు. సదస్సులో పామాయిల్‌లో ఉన్న పోషక విలువలను తెలుపుతూ పోస్టర్ ప్రజెంటేషన్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం పలువురికి మెరిట్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ వెజిటెబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు భావనా షా, సదస్సు కన్వీనర్ సంజిత్ కాంజిలాల్, ఒటాయ్ కార్యదర్శి హెచ్ఎస్ శర్మ, ఒటాయ్ దక్షిణ భారత జోన్ అధ్యక్షురాలు బీఎల్ఏ ప్రభావతీ దేవి, కోకన్వీనర్ శివశంకర్ పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

సదస్సు ముగింపు కార్యక్రమంలో అతిథులతో నిర్వాహకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 10: ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా భారత ప్రభుత్వ హిందీ విభాగం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హిందీ విభాగం, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతాఫల్‌మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో పలువురు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధకులు పత్ర సమర్పకులు పాల్గొని ప్రత్యక్షంగా, వర్చువల్‌గా ప్రసంగించారు. హిందీ సాహిత్యానికి సంబంధించిన వివిధ అంశాలు, అనువాద సాహిత్యంలోని విభిన్న కోణాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రభు, రామచంద్రం, ఓయూ హిందీ విభాగం హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి, అనుపమ, సంగీతావ్యాస్ సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో పలు డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు తమ విద్యార్థులను సదస్సుకు తీసుకువచ్చారు. పత్ర సమర్పకులకు నిర్వాహకులు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, కళాశాలల అధ్యాపకులు సుధ, యాదవ్, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండ్రోజుల పాటు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ పరీక్షలు

కంటోన్మెంట్, జనవరి 10: ఓల్డ్ మల్లేపల్లి సీతారాంబాగ్‌లోని లయన్స్ క్లబ్ దవాఖానలో ఈ నెల 17, 18 తేదీల్లో ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు రాంకీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ మువ్వా రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్స్‌ల్యాండ్ ప్రతినిధి విద్యాభూషణ్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సెక్రటరీ సందీప్ హరి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో గ్రహణం మొర్రి, గ్రహణం అంగులీకం, కాలిన గాయాలతో బాధ పడేవారికి, చేతులు, వాటి వేళ్లు, గొంతు అతుక్కొని ఉన్న వారికి ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించడానికి ఈ శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. ప్లాస్టిక్ సర్జరీ అవసరాలను అంచనా వేసేందుకు ఈ నెల 17, 18 తేదీల్లో స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీలిక పెదవి, క్రానియోఫేషియల్ అనోమలీస్, పుట్టుకతో వచ్చే చేతి వైకల్యాలు, ప్రసూతి బ్రాచియల్ ప్లెక్సస్ గాయం, పోస్ట్-బర్న్స్, పోస్ట్-ట్రామా వైకల్యాలు, వాస్కులర్ అనోమలీస్, 12-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ప్రభావితం చేసే ఇతర వైకల్యాల గురించి ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 16వ తేదీలోపు స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు 10 రోజుల పాటు శస్త్ర చికిత్సలు చేయబడుతుందని తెలిపారు. సర్జరీ చేయించుకోవాలనుకునే వారు 9908630301, 9848241640 లో సంప్రదించాలని సూచించారు. ఈ శిబిరంలో డాక్టర్లు భవానీప్రసాద్, సుదర్శన్‌రెడ్డి వారి సిబ్బందితో చికిత్సలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీలకు సంబంధించి అన్నీ ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు.

కంప్యూటర్ కోర్సులో సర్టిఫికెట్ల అందజేత

అమీర్‌పేట్, జనవరి 10 : కంప్యూటర్ బేసిక్స్‌లో ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు మంగళవారం కమ్మ సంఘం అమీర్‌పేట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ద్వారా సంస్థ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. అమీర్‌పేట్ కమ్మ సంఘం హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్న 65 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్స్ బేసిక్స్‌లో సంఘం తరపున శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారంతో ప్రస్తుత బ్యాచ్ శిక్షణ ముగిసిందని, తదుపరి బ్యాచ్‌కు అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు జనవరి 18 ఉదయం 10 గంటలకు అమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం కార్యాలయంలో జరుగుతాయని, ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 20 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎటువంటి వయో పరిమితం లేదని, 10వ తరగతి ఉత్తీర్ణత ఉంటే సరిపోతుందని, మరిన్ని వివరాలకు 9849566945, 9177661161లో సంప్రదించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

బొల్లారం, జనవరి 10 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని తిరుమలగిరి రవాణా శాఖ కార్యాలయంలో యశోద దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్, బీపీ, షుగర్, కంటి, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆర్టీవో స్వామి మాట్లాడుతూ.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు సాయికిరణ్, రవి తేజ, హరికృష్ణ, కమల్‌తేజ్, కావ్య, వైద్య సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

చిక్కడపల్లి : అక్షర సంస్థ, జననీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జననీ ఫౌండేషన్ అధ్యక్షుడు రాచకొండ మల్లేశ్, పాఠశాల హెడ్ మాస్టర్ దేవదాస్, ఉపాధ్యాయులు, అక్షర సంస్థ వాలంటీర్లు స్పందన్‌రెడ్డి, గాయత్రి, తరుశ్ జనీషా, శరణ్య పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజవర్గం పద్మశాలి సంఘం క్యాలెండ్‌ను ఎమ్మెల్సీ ఎల్ రమణ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు సుదేశ్, గ్రేటర్ అధ్యక్షుడు సుదర్శన్, జయరాజు, దశరత్, తిరుపతి, సతీశ్, ఊర్మిళ, రూప, నిర్మల, గౌరీశం, నారాయణమూర్తి, శ్రీను, చంద్రమౌళి, ఎయిర్‌టెల్ రాజు, భిక్షపతి, రోషం బాలు, దేవదాసు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, జనవరి 10

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ రామయ్య

బేగంపేట్, జనవరి 10: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బేగంపేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామయ్య అన్నారు. శుక్రవారం బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాటిగడ్డ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, క్రైమ్స్, డ్రగ్స్, పోక్సో చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద ఫోన్ నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, డ్రగ్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులను వేధించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్ అంధకారంలోకి వెళుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కృష్ణయ్యకు అభినందనలు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 10: ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ కృష్ణయ్యను ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు కలిసి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శేఖర్, ప్రణయ్, రాజు, ప్రసాద్, సతీశ్, మహిపాల్, మహేంద్ర, శ్యామ్, మధుసూదన్, విజయ్, రేవంత్, శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు, జాతీయ యువజన దినోత్సవం జరిగింది. సాహిత్య సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థినులు పాల్గొని సంక్రాంతి ముగ్గులు వేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ లావణ్య, వెంకటేశ్వర్, పద్మజ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, జనవరి 10

ఛాంపియన్ షిప్‌లో సత్తాచాటిన విద్యార్థులు

చిక్కడపల్లి, జనవరి10 ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ ఆధ్వర్యంలో టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్‌లో బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిన్‌ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శేఖర్, అడ్మిన్ కిరణ్, ఫిజికల్ డైరెక్టర్స్ టి.శ్రావణ్, పాండు తదితరులు క్రీడాకారులకు మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులు తరుణ్, శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

గాయకుడు కామేశ్వరరావుకు
జీవన సాఫల్య పురస్కారం

పురస్కార గ్రహీతలతో పరిశ్రమల శాఖ మాజీ డైరెక్టర్ పీవీ వెంకటేశ్వరరావు

ముషీరాబాద్, జనవరి 10: పీవీ రామారావు శతజయంతి వేడుకలు శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరిగాయి. ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి, పీవీ రామారావు జీవిత చరిత్ర గ్రంథావిష్కరణ, పలువురికి పీవీ రామారావు జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మాజీ డైరెక్టర్ పి.వి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గాయకుడు బాల కామేశ్వరరావు, గాయని లక్ష్మీరమకు జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో కేపీ రావు, నిర్మాత డివికె రాజు, అక్కిరాజు, రచయిత గోపాలకృష్ణ, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, వీవీ రాజు, విజయ రాఘవాచారి. కె.శారద, జీఎన్ రాజ్యలక్ష్మి, పీఎన్ ప్రసాద్, డి.రత్నకుమారి, పి.రామగోపాల్, యు.పద్మ పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత

కవాడిగూడ, జనవరి 10: అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ అధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియగౌడ్‌లతో కలసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 120మందికి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, మీడియా ఇన్‌చార్జి ప్రభాకర్, డివిజన్‌ల అధ్యక్షులు శ్యామ్‌యాదవ్, రాకేశ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రీధరాచారి, శంకర్, శివముదిరాజ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు దిలీప్‌యాదవ్, నాయకులు వెంకటేశ్, నవీన్‌గౌడ్, మహేందర్‌బాబు, బాణు, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ వాజిద్‌హుస్సేన్, నాయకులు వి.డి.కృష్ణ, సాయిబాబా పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధి నివారణకు రక్త నమూనాల సేకరణ

బన్సీలాల్‌పేట్, జనవరి 10 : బోధకాల వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో దోమలు లేకుండా జాగ్రత్తలను తీసుకోవాలని బోయిగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అనిల్‌కుమార్ అన్నారు. వైద్య శాఖ ఆదేశాల మేరకు బన్సీలాల్ పేట్, న్యూబోయిగూడలలో వైద్య సిబ్బంది బస్తీల్లో ప్రజలకు వ్యాధి నివారణ, లక్షణాలపై అవగాహన శిబిరం నిర్వహిస్తున్నారు. ల్యాబోరేటరీ నుంచి రిపోర్టులు వచ్చాక తగిన ప్రణాళిక రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉండే మురుగునీటిలో గుడ్లు పెట్టే క్యూలెక్స్ రకం దోమ కాటు వలన బోధకాల వ్యాధి వ్యాపిస్తుందని ఆయన పేర్కొన్నారు. జ్వరం, కాళ్ల వాపు లాంటి లక్షణాలు కలిగి ఉంటే వైద్యులను కలిసి చికిత్స పొందాలని కోరారు.

ప్రాధాన్య పోస్టుల్లో
అవకాశం కల్పించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 10: రాష్ట్రంలో బీసీ పోలీసు అధికారులకు ప్రాధాన్య పోస్టుల్లో అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేశారు. ఎస్సై స్థాయి నుంచి ఐపీఎస్‌ల వరకు బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు, సీనియారిటీ ఉన్నా పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో బీసీలకు ప్రతిసారీ అన్యాయమే జరుగుతోందని వాపోయారు. లాబీయింగ్ చేసేవారికి, రాజకీయ పలుకుబడి ఉన్న రెండు కులాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

ఘనంగా స్పోర్ట్స్ డే

స్పోర్ట్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు

చిక్కడపల్లి, జనవరి 10 : బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ పాఠశాలలో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హాజరై క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్‌కు
విద్యార్థిని ఎంపిక

ప్రదర్శనలో ఆర్వి‌రెడ్డి రూపొందించిన వీల్ చైర్

బొల్లారం, జనవరి 10: భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ(డీఎస్‌టీ), నేషనల్ ఇన్నోవేషన్ (ఎన్ఐఎఫ్)సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మానక్ ఎగ్జిబిషన్‌లో బోయిన్‌పల్లి సెయింట్ పీటర్స్ పాఠశాలకు చె